**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక



**సన్ హాస్పిటల్**

Dr. S.SOBHA SARAN

: 95155 50525, 98662 21525

24/7 Emergency



సంపుటి : 5 | సంచిక : 154 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయలు | తేదీ: ఆదివారం 31-5-2026 | పేజీలు : 8 | E-mail:vajrabharathi@gmail.com



**అకుంఠిత దీక్షతో...**
**విజయాన్ని అలవాటుగా మార్చుకుని**
**తణుకులో అగ్రగామి విద్యాసంస్థగా**
**మరోసారి సత్తా చాటుకున్న**
**...రూట్స్**

SMART e-EDUCATION FOR BEST FUTURE

IIT NEET Foundation School

SSC 2026

**టౌన్ ఫస్ట్**

ROOTS

# 596



**PRATTI BALA SATYA HARINI**
Ht. No. 2610101703

**వరుసగా రెండోసారి**
**టౌన్ ఫస్ట్‌తో రూట్స్ ప్రభంజనం**



**591**
CHALLA YOSHITA
Ht. No. 2610102404



**591**
RAPARTHI S.S.SAI CHAITANYA
Ht. No. 2610101506



**590**
BODAPATI VENU GOPAL
Ht. No. 2610100019



**590**
VETCHA KARTHEEK
Ht. No. 2610102044

SUBJECT WISE TOP MARKS

| Subject | Marks | Students |
|---|---|---|
| Maths | 100/100 | 65 |
| Science | 100/100 | 12 |
| Social | 100/100 | 9 |
| Telugu | 100/100 | 8 |

**ఈ విజయాలన్నీ..**
**ఇంకా ఉన్నత విజయాల దిశగా...**

Admissions are in progress

విహాన్ VIHAAN
IIT JEE & NEET ACADEMY
DLK Road, Old Town, Near Roots School New Campus
TANUKU. ✆ 98489 23868, 98489 23879

Courses offered
M.P.C.
Bi.P.C

Limited Admissions Only

# roots

School of Essential Faculties

**Pre-KG to X Class (English Medium)**

Campus - I : Sattirajuvari Street, TANUKU - 534 211
Campus - II : Irragavaram Road, Old Town, TANUKU

Tel : 08819 - 225955 Cell : 9440864017

విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight


# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక








సంపుటి : 5 సంచిక : 154 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: ఆదివారం 31-5-2026 పేజీలు : 8 E-mail:vajrabharathi@gmail.com




## ఆయన పేమెంట్ కోటాలో
# సీఎం గద్దెనెక్కారు..

కాంగ్రెస్‌ను బొందపెట్టేందుకు ప్రజలు సిద్ధం

చిన్న కాంట్రాక్టర్లను ముంచుతున్న జీవో 17ను రద్దు చేయాలి... బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే 50 వేల మందిని కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతాం

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్ల జేఏసీ మహాధర్నాలో కేటీఆర్

2లో

## ధవళేశ్వరం ఆయకట్టు రైతులకు శుభవార్త

నేటినుంచి నీటి విడుదలకు నిర్ణయం

నీటిపారుదల సలహామండలి భేటీలో నిర్ణయం

మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి

కాకినాడ,మే: మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని

## అమరావతి అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ పై
# సీఎం చంద్రబాబు ఫోకస్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 61వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం

భవిష్యత్ ప్రణాళికలపై చర్చ.. మొత్తం 18 ప్రతిపాదనలకు ఆమోదం

హైకోర్టు భవనాల వద్ద రూ.547 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన

అమరావతికి సొంత అగ్నిమాపక విభాగం, బిల్డింగ్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

9 జిల్లాలను కలుపుతూ అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి ప్రణాళిక



2లో

అమరావతి రాజధాని నిర్మాణ పనుల్లో వేగం పెంచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శనివారం ఆయన అధ్యక్షతన జరిగిన 61వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో 18 కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాజధానిలో పటిష్టమైన అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ ఉండాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో భాగంగా, హైకోర్టు భవనాలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.547.07 కోట్లు కేటాయించడానికి అథారిటీ ఆమోదం తెలిపింది. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు పీపీపీ పద్ధతిలో జెయింట్ అబ్జర్వేషన్ వీల్ నిర్మాణానికి, భవన నిర్మాణ వివాదాల సత్వర పరిష్కారానికి ప్రత్యేక బిల్డింగ్ ట్రైబ్యునల్ ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పాటు, అమరావతిలో సమర్థవంతమైన అగ్నిమాపక నియంత్రణ కోసం సీఆర్డీఏకు సొంత ఫైర్ వింగ్ ఏర్పాటు చేసుకునేందుకు



# బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్

తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తతల మధ్య బాల్క సుమన్ అరెస్ట్

పోలీసులను అడ్డుకుని, నినాదాలు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు

ఇది కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపేనన్న బాల్క సుమన్

## ఈసారి రుతుపవనాలకు ఎల్ నినో దెబ్బ

### ఐఎండీ తాజా నివేదిక

ఈ ఏడాది దేశంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం

ఎల్ నినో ప్రభావమే కారణమని వెల్లడించిన వాతావరణ శాఖ

కేరళలో జూన్‌లోనూ వర్షాలు తక్కువగానే ఉంటాయని అంచనా

ఢిల్లీ, రాజస్థాన్‌లో ఆకస్మిక వర్షాలతో చల్లబడిన వాతావరణం

ఢిల్లీలో జూన్ 4 వరకు వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని వెల్లడి

# ఉచిత విద్యుత్ ఎత్తేయం

మోటార్లకు మీటర్లు... బీఆర్ఎస్‌కు సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి

వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయబోమని సవాల్

మీటర్లు పెట్టకపోతే బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంటుందా అని ప్రశ్న

హరీశ్ రావు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని రేవంత్ విమర్శ

రైతులకు నాణ్యమైన విద్యుత్ కోసమే 'రైతు డిస్కం' అని స్పష్టత

వద్దు కొనకపోతే బీజేపీ నేతల ఇళ్ల ముందు నిరసనలని హెచ్చరిక

తెలంగాణలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకే 'రైతు డిస్కం' ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఆరోపణలను ఖండిస్తూ, బీఆర్ఎస్‌కు సంచలన సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించినా, ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తాము మీటర్లు పెట్టకుండా ఉచిత విద్యుత్‌ను విజయవంతంగా కొనసాగిస్తే, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటుందా? అని నిలదీశారు.

2లో





2లో

## కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం

డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్

## డీల్‌పై సంతకానికి ట్రంప్ నో

ఒప్పందంలో కొన్ని అంశాల పట్ల అసంతృప్తి

సంతకం చేయకుండానే సిచ్యుయేషన్ రూమ్ బయటకు..



వాషింగ్టన్: అమెరికా, ఇరాన్‌ల మధ్య మళ్లీ యుద్ధ జ్వాలలు మొదలవుతాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మరో 60 రోజులపాటు పొడిగించేందుకు, హార్మూజ్‌లో స్వేచ్ఛాయుత నౌకాయానానికి

2లో

# మేనల్లుడిపై దాడి... బీజేపీపై మమతా బెనర్జీ ఆగ్రహం

టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై సోనార్‌పూర్‌లో దాడి

దాడికి బీజేపీ ప్రభుత్వమే కారణమన్న మమత బెనర్జీ

పాలకులు హంతకులుగా మారారని తీవ్ర వ్యాఖ్య

ఈ దాడిని ఖండించిన కాంగ్రెస్, ఎస్పీ అధినేతలు

పోలీస్ భద్రత లేకపోవడంపై విపక్షాల విమర్శలు

పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లా సోనార్‌పూర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఆరోపించారు. శనివారం సాయంత్రం మమతా బెనర్జీ సోషల్ మీడియాలో



# ఉచిత విద్యుత్ ఎత్తేయం

'రైతు డిస్కం' ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన, అంతరాయం లేని ఉచిత విద్యుత్ అందించడంతో పాటు, జవాబుదారీతనం పెంచడమే దీని లక్ష్యమని తెలిపారు. దేశంలోనే ఇలాంటి ఏర్పాటు చేయడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. బ్లాక్‌మెయిల్ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని, ఎలాంటి ప్రతిపాదన లేకుండానే పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని, వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని జోస్యం చెప్పారు. ధాన్యం కొనుగోలు అంశాన్ని కూడా ప్రస్తావించిన సీఎం, మద్దతు ధర ప్రకటించిన కేంద్రమే వడ్లు కొనాలని, లేదంటే జూన్ 15 తర్వాత బీజేపీ నేతల ఇళ్ల ముందు వడ్ల కుప్పలు పోస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విద్యుత్, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐకి ఫిర్యాదు చేశామని, దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. తాను 2034 వరకు తెలంగాణ రాజకీయాల్లోనే ఉంటానని, 2029లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# డీల్‌పై సంతకానికి ట్రంప్ నో

ఉద్దేశించిన తాత్కాలిక ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయకపోవడమే ఇందుకు కారణం. ఈ పరిణామం పట్ల ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అమెరికా, ఇరాన్ ప్రతినిధులు సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపి తాత్కాలిక ఒప్పందాన్ని సిద్ధం చేశారు. దీన్ని పరిశీలించిన ట్రంప్ సంతకం చేసేందుకు నిరాకరించినట్లు సమాచారం. ఒప్పందంలో కొన్ని అంశాల పట్ల ఆయన సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. సిచ్యుయేషన్ రూమ్‌లో తన సలహాదారులతో చర్చించానని, ఇరాన్‌తో ఒప్పందంపై అతిత్వరలో తుది నిర్ణయం తీసుకుంటానని ట్రంప్ శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, డీల్‌పై సంతకం చేయకుండానే సిచ్యుయేషన్ రూమ్ నుంచి బయటకు వెళ్లిపోవడం గమనార్హం. ఇరాన్‌తో చేసుకొనే ఏ ఒప్పందమైనా అమెరికాకు లబ్ధి చేకూర్చేదిగా ఉండాలని ట్రంప్ భావిస్తున్నారని అమెరికా అధికార వర్గాలు చెబుతున్నాయి. పశ్చిమాసియాలో శాంతి సాధన కోసం డీల్ విషయంలో అమెరికాతో చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నారని ఇరాన్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇరాన్‌తో మళ్లీ యుద్ధానికి సిద్ధమేనని అమెరికా రక్షణ శాఖమంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# ఈసారి రుతుపవనాలకు ఎల్ నినో దెబ్బ

దేశంలో 2026 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక అంచనాలను విడుదల చేసింది. ఈ ఏడాది కేరళ సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో 'సాధారణం కంటే తక్కువ' వర్షపాతం నమోదవుతుందని శనివారం వెల్లడించింది. దీనికి ఎల్ నినో ప్రభావమే ప్రధాన కారణమని, ఇది దాని విచిత్రమైన లక్షణమని ఐఎండీ డైరెక్టర్ నీతా కే గోపాల్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రుతుపవనాల తీరు ఆశాజనకంగా లేదు. కేరళతో పాటు దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కన్నా తక్కువగా ఉంటుంది" అని వివరించారు. ముఖ్యంగా కేరళలో జూన్ నెలలోనూ వర్షపాతం తక్కువగానే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. "రుతుపవనాల ఆగమనం తర్వాత, జూన్ 10 ప్రాంతంలో కొన్ని మంచి వర్షాలు పడవచ్చు. కానీ ఆ తర్వాత వర్షాలు తగ్గుముఖం పడతాయి. దీంతో నెల మొత్తం మీద వర్షపాతం తక్కువగానే నమోదవుతుంది" అని నీతా గోపాల్ తెలిపారు. ఎల్ నినో సంవత్సరంలో వర్షపాతం ఇలాగే అస్థిరంగా ఉంటుందని, కొన్నిసార్లు మంచి వర్షాలు కురిసి, ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడుతుందని ఆమె అన్నారు. ఇదిలా ఉండగా, శనివారం సాయంత్రం ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, బలమైన గాలులతో కూడిన వర్షం పలు ప్రాంతాలను ముంచెత్తింది. గత కొద్ది రోజులుగా నెలకొన్న తీవ్రమైన వేడి, ఉక్కపోత నుంచి ఈ వర్షం ప్రజలకు ఉపశమనం కలిగించింది. జూన్ 4 వరకు ఢిల్లీలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ వాతావరణంలో మార్పులు కనిపించాయి. చురు, హనుమాన్‌గఢ్, శ్రీ గంగానగర్, బికనీర్ వంటి ప్రాంతాల్లో ఇసుక తుపానులు సంభవించగా, జైపూర్‌లో బలమైన గాలులతో వర్షం కురిసింది. కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో వడగళ్ల వాన పడినట్లు సమాచారం.

# ఆయన పేమెంట్ కోటాలో సీఎం గద్దెనెక్కారు..

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొందపెట్టడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పేమెంట్ కోటాలో సీఎం గద్దెనెక్కారని, ఆయన రెగ్యులర్ సీఎం కాదని, రెన్యువల్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు 13 డిక్లరేషన్‌లు, ఆరు గ్యారంటీలు 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. శనివారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జీవో 17ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో చిన్న కాంట్రాక్టర్లకు ఇచ్చిన నిధుల టెండర్లపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్ల పేరుతో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 72 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మబలికి జీవో 17తో చిన్న చిన్న కాంట్రాక్టర్లను కూడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. జీవో 17ను రద్దు చేసేంతవరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టంచేశారు. రాష్ట్రంలో కాంట్రాక్టులు సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కొడుకు, బీజేపీ నేతలకు దక్కుతున్నాయని ఆరోపించారు. 2028లో బీఆర్ఎస్ వస్తుందని, 50 వేల మందిని కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతామని కేటీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కాంట్రాక్టర్ల జేఏసీ చైర్మన్ మందా శ్యామ్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

**ఒక్క ఇల్లయినా కట్టావా?**

జీహెచ్ఎంసీలో ఒక్క ఇల్లయినా కట్టావా అంటూ సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. కానీ ఎంత మంది ఇళ్లు కూల్చి వారి ఉసురుపోసుకున్నారో తెలుసా అంటూ ఘాటుగా మండిపడ్డారు. శనివారం మధ్యాహ్నం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధ్యక్షతన జరిగిన బూత్ లెవల్ ఏజెంట్స్ (బీఎల్ఏ) సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. 'నూరు రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నిస్తే కండలు తిరిగిన పహిల్వాన్ అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా... అన్న సీఎం రేవంత్‌రెడ్డి 30 నెలలైనా పిల్లలు పుట్టకపోతే నిన్ను ఏమనాలి?'అని సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# మేనల్లుడిపై దాడి... బీజేపీపై మమతా బెనర్జీ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

స్పందిస్తూ, "పాలకులు హంతకులుగా మారారు. బీజేపీ సిగ్గుపడాలి" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడికి సంబంధించిన వీడియోను కూడా ఆమె తన పోస్టులో పంచుకున్నారు. ఎన్నికల హింసలో ప్రాణాలు కోల్పోయిన సంజూ కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన అభిషేక్‌పై బీజేపీ మద్దతు ఉన్న దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎంసీ ఆరోపించింది. ఈ దాడిని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేతకు ఉద్దేశపూర్వకంగానే సరైన పోలీస్ భద్రత కల్పించలేదని, ఇది బీజేపీ ప్రతీకార రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించాలని, ఇలాంటి దాడులను నివారించాలని ఆయన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ ప్రతిపక్ష నేత అఖిలేష్ యాదవ్ కూడా ఈ ఘటనపై స్పందించారు. టీఎంసీ కీలక నేతపై జరిగిన ఈ దాడి, బెంగాల్‌లోని బీజేపీ ప్రభుత్వం ద్వేషపూరిత, హింసాత్మక రాజకీయాలు మాత్రమే చేయగలదని నిరూపించిందన్నారు. సున్నితమైన వాతావరణంలో పోలీసుల గైర్హాజరు వెనుక పెద్ద కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.

# కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

# ధవళేశ్వరం ఆయకట్టు రైతులకు శుభవార్త

నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నందన నీటిని విడుదల చేస్తామని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. ఈ మేరకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు: కిషన్ రెడ్డి

మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలాడుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు. ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమరావతి అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ పై సీఎం చంద్రబాబు ఫోకస్

అంగీకరించారు. ఏలూరు నుంచి ప్రకాశం వరకు 9 జిల్లాలకు విస్తరించే అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కూడా అంగీకారం తెలిపారు. రాజధానిలోని అన్ని భవనాలకు సెంట్రల్ కూలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ప్రతి టౌన్‌షిప్‌లో ఆర్థిక కార్యకలాపాలు ఉండేలా చూడాలని సీఎం సూచించారు. వీటితో పాటు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్, ఎల్పీఎస్ లేఅవుట్లలో ఏటీఎంల ఏర్పాటు, 495 మంది రైతులకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు వంటి పలు అంశాలను అథారిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, సీఎస్ జి. సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో 'యోగాంధ్రఏ2026' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 21న జరిగే ఈ వేడుకను విజయవంతం చేసేందుకు కోటి మంది ప్రజలను భాగస్వాములను చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ కార్యక్రమ నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, జూన్ 21న రాజధాని అమరావతిలో 25 వేల మందితో రాష్ట్ర స్థాయి యోగా ఈవెంట్ నిర్వహించనున్నారు. కృష్ణా నదిపై కొత్తగా నిర్మించిన వంతెనపై జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పాల్గొంటారు. అదే రోజున అన్ని జిల్లా కేంద్రాల్లో వెయ్యి మంది చొప్పున యోగా కార్యక్రమాలను నిర్వహిస్తారు. వీటిలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటారు. జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగా వారోత్సవాలు జరగనున్నాయి. "ఒక జిల్లా – ఒక థీమ్"తో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. పార్కులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రాష్ట్రంలోని 56 పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక యోగా సెషన్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు గాను ప్రతి జిల్లాకు రూ. 25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. ప్రస్తుతం ఉన్న 1.50 లక్షల మంది యోగా శిక్షకులకు అదనంగా మరో లక్ష మందికి శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగం చేయనున్నారు.

**ప్రజలకు అందుబాటులో యోగా వీడియోలు**

ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ యోగా, నాచురోపతి విభాగ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు రూపొందించిన 'యోగాంధ్ర' పోస్టర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. వివిధ ఆసనాలు, ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలపై తాను రూపొందించిన వీడియోలను ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు మంతెన తెలిపారు. 8142404888 నంబర్‌కు 'ఎఱ' అని మెసేజ్ పంపడం ద్వారా లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ వీడియోలను పొందవచ్చని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు నారాయణ, సత్యకుమార్, ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్

తనను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ నిర్ణయించారని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. అరెస్ట్‌కు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనపై 250కి పైగా కేసులు పెట్టారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహాలో వేధిస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన సాగుతోందని విమర్శించారు. సింగరేణిలో వందల కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని చెబుతూనే, నేతలను విచారణ పేరుతో వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. తాను ఎక్కడకూ పారిపోలేదని, పార్టీ కార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు.

**అరెస్టు సమయంలో ఉద్రిక్తత**

బాల్క సుమన్ అరెస్టు చేసే సమయంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం కనిపించింది. అరెస్ట్‌ను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించడంతో పార్టీ కార్యాలయం వద్ద గందరగోళం ఏర్పడింది. బాల్క సుమన్ తెలంగాణ భవన్‌లో ఉన్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అయితే, పోలీసులు లోపలికి వస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం బీఆర్ఎస్ న్యాయవాదులతో చర్చలు జరిపిన పోలీసులు బాల్క సుమన్‌ను అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు.




# ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన ఏలేశ్వరం మండల సర్వసభ్య సమావేశం

ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు హాజరు

అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

పారదర్శకంగా,బాధ్యతగా పనిచేయాలని అధికారులకు ఎంపీపీ సూచన

రైతులకు విత్తనాలు,విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,30:-** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు,మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.గత సమావేశాల్లో లేవనెత్తిన స్థానిక సమస్యలపై ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధికారులను వివరాలు కోరుతూ,పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధిలో అధికారులు పారదర్శకంగా,బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.వచ్చే ఖరీఫ్ సీజన్ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు,వ్యవసాయ పరికరాలు సమయానికి అందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మండల పరిధిలో వివిధ శాఖల్లో బదిలీపై వెళ్లుతున్న ఉద్యోగులకు ఈ సమావేశంలో ఘనంగా వీడ్కోలు పలికారు.అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులు కలిసి ఆత్మీయ స్వాగతం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ, వైస్ ఎంపీపీలు చిక్కాల రాజలక్ష్మి లక్ష్మణరావు, సాదే లోవరాజు,ఎంపీటీసీలు పసల సూరిబాబు, కొప్పుల బాబ్జి, బుద్ధ సత్యవతి, కాలారి గిరీష , లింగంపర్తి, ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, సూతి బూరయ్యతో పాటు పలువురు మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆదేశాలతో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ



**కిర్లంపూడి,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మే, 30:-** జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆదేశాల మేరకు కిర్లంపూడి మండలం తామరాడ వంతెన సమీపంలోని చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శృంగార వల్లభ స్వామి ఆలయానికి కాలినడకన వెళ్లే భక్తుల కోసం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కీర్తిశేషులు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమం ద్వారా సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు లబ్ధి పొందుతున్నారు. వేసవి తీవ్రత మధ్య కాలినడకన ఆలయానికి చేరుకునే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తుమ్మలపల్లి రమేష్కు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, కాయల మణికంఠ, పాలెం బాబీ, కొలమూరు భద్ర, కొలమూరు బుజ్జి, మాజీ ఎంపీటీసీ గోకేడ సత్యనారాయణ, రేవూరి శ్రీను, కొలమూరు అబ్బాయి, దొడ్డి గొల్లయ్య, కాకడ సత్తిబాబు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షిర్డీ సాయి ఆలయం లో ప్రత్యేక పూజలు

**తాళ్లపూడి, వజ్ర భారతి మే 30:** మండల కేంద్రమైన తాళ్లపూడి లో నిర్మించిన శ్రీ షిర్డీ సాయి ఆలయ 21 వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక అభిషేకములు, పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి జనార్ధన్ ఆధ్వర్యంలో అర్చకులు చేబోలు సుబ్రహ్మణ్యం పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా గా అయ్యప్ప స్వామి, షిర్డీ సాయి ఆలయ నిర్మాణాల కోసం చేసిన కృషి, చరిత్ర, వెల్లడించారు.



## ఉప్పాడ గ్రామంలో ప్రమాద బాధిత కుటుంబాలకు

# రూ.2 లక్షల ఆర్థిక సహాయం

### భరోసా కల్పించిన జనసేన నాయకులు



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,30:-** పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రభుత్వం తరపున రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయ చెక్కులు అందజేశారు.ఇటీవల ఉప్పాడ గ్రామానికి చెందిన కొందరు మహిళలు జీవనోపాధి కోసం చేపల విక్రయ నిమిత్తం సామర్లకోటకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళతో పాటు ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందడం తీవ్ర విషాదానికి దారితీసింది.ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను పాడా పిడి శివరాం ఆధ్వర్యంలో పిఠాపురం ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు),మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు,ఓదూరి కిషోర్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెందవద్దని,జనసేన పార్టీ పూర్తిగా అండగా నిలుస్తుందని తెలిపారు.ముఖ్యంగా మృతుల పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పనిచేస్తోందని,ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలబడటమే ప్రభుత్వ లక్ష్యమని నాయకులు తెలిపారు.తక్షణ ఆర్థిక సహాయం ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల పట్ల ఉన్న బాధ్యతాయుత నాయకత్వాన్ని మరోసారి చాటిచెప్పారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు సూరిశెట్టి జయకృష్ణ,దానం లాజర్ బాబు,పెంకే జగదీష్,కంచర్ల భవాని శంకర్,వంకా కొండబాబు, మొగలి అప్పారావు,నక్కా నారాయణమూర్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్య ప్రకాష్, స్థానిక నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల స్థలాలు కంపెనీలకు ధారాదత్తం చేస్తారా? దవులూరి దొరబాబు తీవ్ర ధ్వజం

## రామేశ్వరం మెట్ట లేఔట్లో కాలుష్య పరిశ్రమపై తీవ్ర ఆగ్రహం

## ఎమ్మెల్యే చినరాజప్ప ప్రజలకు సమాధానం చెప్పాలని దొరబాబు డిమాండ్



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,30:-** పెద్దాపురం నియోజకవర్గంలో పేదల సొంతింటి కలపై స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మరియు కూటమి ప్రభుత్వం కక్షగట్టాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.జగనన్న ప్రభుత్వంలో 11 గ్రామాల పేదలకు ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన రామేశ్వరం మెట్ట లేఔట్ స్థలాలను నేడు కాలుష్య పరిశ్రమకు కట్టబెట్టడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.చినరాజప్ప ఎమ్మెల్యేగా,మంత్రిగా ఉన్న కాలంలో ఈ నియోజకవర్గంలో పేదలకు ఒక్క సెంటు భూమి కూడా ఇవ్వలేదని దవులూరి దొరబాబు విమర్శిం చారు.పేదవాడికి ఇల్లు కట్టించి ఇచ్చే చేతకాని వారు, ఇప్పుడు ఉన్న స్థలాలను కూడా లాక్కోవడం దుర్మార్గమని ఆయన అన్నారు.11 గ్రామాల లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో 'చెత్త నుండి కరెంటు' తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.పేద ప్రజలను కాలుష్యం, చెత్తకుప్పల మధ్య జీవించమని శాసించే హక్కు ఎవరిచ్చిందని ప్రశ్నించారు.లబ్ధిదారులకు ప్రత్యామ్నాయం చూపించకుండా గ్రామసభల పేరుతో తూతూమంత్రంగా భూములు కంపెనీలకు కట్టబెడుతు న్నారని ఆయన ఆరోపించారు.ఈ నిర్ణయాలపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రామేశ్వరం మెట్ట లేఔట్ను సందర్శించిన అనంతరం ఆర్డీఓ కు వినతిపత్రం సమర్పించిన దవులూరి దొరబాబు అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు."అధికారంలో ఉండి పేదలకు ఒక్క గజం స్థలం ఇవ్వలేని చినరాజప్ప... జగనన్న ఇచ్చిన స్థలాలను కంపెనీలకు దారపోతుంటే చూస్తూ ఊరుకోం.నిరుపేదల ఇళ్ల స్థలాల్లో చెత్త పరిశ్రమ పెడితే అసెంబ్లీని ముట్టడిస్తాం.పేదవాడి స్థలంలో పరిశ్రమ పెట్టనిచ్చే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు.వివాదాస్పద నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని,లేఔట్ ప్రాంతం నుండి పరిశ్రమను తరలించాలని,ఎమ్మెల్యే చినరాజప్ప ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

## అన్నవరం దేవస్థానంలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేసిన నాగేంద్ర చౌదరి






**జగ్గంపేట/అన్నవరం,వజ్రభారతి,ప్రతినిధి, మే, 30:-** అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. వ్రత మండపంలో సామాన్య భక్తులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేలా వ్రత మండపం సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే ఆలయ సీసీ కెమెరాల ద్వారా క్యూ లైన్ల పరిస్థితిని పరిశీలించి, భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అమలు చేస్తున్న డిజిటలైజేషన్, ఆన్లైన్ పేమెంట్స్ వ్యవస్థలను పరిశీలించిన నాగేంద్ర చౌదరి, టికెట్ బుకింగ్లు, వ్రత టికెట్లు, డిజిటల్ చెల్లింపులు సజావుగా సాగుతున్నాయా లేదా అన్న విషయాన్ని స్వయంగా తనిఖీ చేశారు. ఇటీవల జరిగిన ఆటో ప్రమాదం నేపథ్యంలో కొండ దిగువ టోల్గేట్ను సందర్శించి సిబ్బందితో సమావేశమయ్యారు. ఒక ఆటోలో నలుగురికి మించి ప్రయాణికులను అనుమతించవద్దని, వాహనాల రద్దీని సమర్థవంతంగా నియంత్రించాలని సూచించారు. శనివారం నిర్వహించిన స్వామివారి పల్లకీ సేవను దగ్గరుండి పర్యవేక్షించిన ఆయన, కొండపై ఉన్న దుకాణాలను కూడా తనిఖీ చేశారు. అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ ప్రతి దుకాణం వద్ద ధరల పట్టికలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తుల భద్రత, సౌకర్యాలే దేవస్థానం ప్రధాన లక్ష్యమని పేర్కొన్న పాలచర్ల నాగేంద్ర చౌదరి, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.

# ఎరువుల అమ్మకాలపై శిక్షణా కార్యక్రమం

## వ్యవసాయ అధికారి పి. గాంధీ

**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి.వీరబాబు మే :-30 :** జాతీయ ఎరువుల విక్రయాల ఫ్రేంవర్క్ లో భాగంగా మండలంలోని ఎరువుల వర్తకులకు శిక్షణా కార్యక్రమం అన్నవరం రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అధికారి పి గాంధీ నిర్వహించారు. రైతులకు ఎరువుల పంపిణీలో ఇబ్బందులు లేకుండా రైతులే స్వయంగా యాప్ ద్వారా తమకు కావాల్సిన ఎరువులను ఇంటివద్ద నుంచే బుక్ చేసుకుని క్యూ ఆర్ కోడ్ ద్వారా క్రయ విక్రయాలు చేసుకోవచ్చని తెలిపారు.పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఈ విధానం ఈ పంటకాలంలో కాకినాడ జిల్లాలో పరిశీలన నిమిత్తం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ విధానం ద్వారా ఎరువుల వినియోగాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి,వ్యవసాయేతర వినియోగాన్ని నియంత్రించడానికి వీలవుతుందని వివరించారు. వ్యవసాయ సహాయకులు మణికంఠ, జగదీశ్,మండలంలోని ఎరువుల వర్తకులు పాల్గొన్నారు.





## మల్లిశాల ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని జ్యోతుల నవీన్ భరోసా

**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మే, 30:-** మల్లిశాల గ్రామానికి చెందిన పలువురు విహారయాత్ర ముగించుకుని వస్తుండగా కొత్తపల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కందికట్ల లక్కీ, కొండేపూడి వివేక్, దిమ్మల పద్మిని ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ శనివారం బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, అకాలంగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన నందికోళ్ల సింగరం ఇటీవల గుండెపోటుతో కన్నుమూయడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, సియాదుల పెద్దకాపు, ఎంపీటీసీ కానవరెడ్డి రామకృష్ణ, ఇందిరపు దుర్గబాబు, మట్ట శ్రీను, ఇంజరపు రాజు, ఇంజరపు లక్ష్మణ్, భాను, కందికట్ల వీరబాబు, కొండేపూడి వెంకటరమణ, గుడాల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరు సర్పంచ్ అభ్యర్థిగా కొరుప్రోలు కృష్ణ,గెలుపుకు సహకరించండి.

### దాడిశెట్టి రాజా మాజీ మంత్రి

**కోటనందూరు, మే 30, వజ్రభారతి:** కాకినాడ జిల్లా, కోటనందూరు వైకాపా సర్పంచ్ అభ్యర్థిగా కొరుప్రోలు కృష్ణ స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తారని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బూతు లెవెల్ ఏజెంట్లు ఏకతాటిపైకి వచ్చి గెలుపుకు సహకరించాలని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇప్పటినుండి ప్రజలతో మమేకమై సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని, సర్పంచ్ గా కృష్ణ ని గెలిపించి బహుమతిగా ఇవ్వాలని గ్రామ వైసీపీ క్యాడర్ ను కోరారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం..

### నిరుపేదల పక్షాన "మన ఊరు - మన బాధ్యత " ఫౌండేషన్...



**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. వీరబాబు మే :-30 :** గ్రామం లో నిరుపేదల పక్షాన కష్టకాలంలో ఉన్నవారికి ఆర్థిక సహాయాలు అందించడమే లక్ష్యమని "మన ఊరు - మన బాధ్యత" ఫౌండేషన్ అధినేత పెదపాటి ఆనంద్ తెలిపారు.కాకినాడ జిల్లా మెరక చామవరం లో స్థానిక అంబేద్కర్ కాలనీలో గురుజు నూకరాజు భార్య సోమలమ్మ మరియు సరిపల్లి నానిబాబు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను " మన ఊరు - మన బాధ్యత" ఫౌండేషన్ అధినేత పెదపాటి ఆనంద్, కొల్లా చిన్న, పెదపాటి సుధా జోషప్ పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబాలకు 25 కేజీల రైస్ బాగ్, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా " మన ఊరు - మన బాధ్యత " ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, మా స్వగ్రామమైన అంబేద్కర్ కాలనీలో గల నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పులి బాపిరాజు,జి. సింహాచలం, ఎమ్మిలి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరులో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**కోటనందూరు, మే 30, వజ్రభారతి:** కాకినాడ జిల్లా, కోటనందూరు లో మండల సిఐటియు అధ్యక్షుడు ముక్కుడుపల్లి బాబురావు,కార్యదర్శి షేక్ పద్మ ల ఆధ్వర్యంలో 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగినవి. ఈ సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక వర్గం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం నిరంతరము పోరాడుతున్న సంఘం సిఐటియు అని, 1970 మే 30వ తేదీన ఐక్యత పోరాటం అనే నినాదంతో కార్మిక వర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయముగా సిఐటియు ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.



రాబోయే రోజులలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయాలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మికులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1న సీఎం చంద్రబాబు తుని పర్యటనపై ఏఎస్ఎల్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా

**కోటనందూరు,మే 30, వజ్రభారతి .:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1వ తేదీన తుని మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం చామవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా, సీఎం భద్రత అధికారి కృష్ణారావు ఇతర రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి ఏఎస్ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్న ప్రదేశాలన్నిటిని జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీఎం భద్రత అధికారులు.. రెవెన్యూ, పోలీస్ ఇతర అధికారులతో కలిసి ప్రతి ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. చామవరం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, పార్టీ క్యాడర్ సమావేశం వేదిక, ప్రజా వేదిక, స్టాల్స్, పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛను పంపిణీ చేయనున్న లబ్ధిదారుల గృహాన్ని అక్కడ పరిస్థితులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి ఎస్పీ



రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుని మండలం చామవరం గ్రామం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్జరం కృష్ణమ్మ చెరువులో 'మట్టి' మాఫియా చెలరేగిపోతోంది!

### అధికారులు కన్నెత్తి చూడట్లేదు. మూడు రోజులుగా భారీ యంత్రాలతో దందా!

### టీడీపీ నాయకుల కనుసన్నల్లోనే అక్రమ తవ్వకాలు!

### ట్రాక్టర్ రూ. 1,500.. లారీ రూ. 5 వేల నుంచి 6 వేల వరకు విక్రయాలు!

### గుట్టుచప్పుడు కాకుండా దూరప్రాంతాలకు తరలింపు!

**తాళ్లపూడి : వజ్ర భారతి మే 30:** నియోజకవర్గంలో మట్టి మాఫియా బరితెగించింది. నిబంధనలను తుంగలో తొక్కి అధికార పక్ష బలం చూసుకుని చెరువులను గుల్ల చేస్తోంది. గజ్జరం గ్రామంలోని 'కృష్ణ చెరువు'ను టార్గెట్ చేసిన మట్టి మాఫియా గత మూడు రోజులుగా యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు సాగిస్తోంది. స్థానిక టీడీపీ నాయకుల కనుసన్నల్లోనే ఈ దందా మొత్తం సాగుతున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి.భారీ యంత్రాలతో లూటీ చేస్తున్నారు. జలసిరి కార్యక్రమం అడ్డుపెట్టుకుని రైతుల పేరుతో మట్టి ని దూర ప్రాంతాల్లో వారికి ట్రాక్టర్లు, లారీ లతో తరలించేస్తున్నారు. సాధారణంగా చెరువుల్లో పూడికతీత పనులకు పరిమితులు, అనుమతులు ఉండాలి. కానీ, ఇక్కడ అవేమీ పట్టనట్లు మాఫియా యే అధికారులుగా, పరిశీలకులుగా వ్యవహరిస్తూ మట్టిని యాదేచ్ఛగా తరలించేస్తున్నారు. గత మూడు రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా భారీ పొక్లెయినర్లు, జేసీబీ యంత్రాలను ఉపయోగించి చెరువు గర్భాన్ని తవ్వేస్తున్నారు. కృష్ణమ్మ చెరువు నుంచి నిమిషాల వ్యవధిలోనే వందలాది ట్రాక్టర్లు, లారీల్లో మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఈ మట్టిని స్థానికంగా కాకుండా గుట్టుచప్పుడు కాకుండా దూరప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**దోపిడీ.. రేట్లు ఇలా..!**

అధికార పార్టీ అండ దండలుండటం తో మట్టి మాఫియా ఒక్కో ట్రిప్పునకు భారీగా వసూలు చేస్తోంది.





ఒక ట్రాక్టర్ మట్టి కావాలంటే రూ. 1,500 చొప్పున విక్రయిస్తున్నారు.ఇక లారీ మట్టికైతే ఏకంగా రూ. 5,000 నుంచి రూ. 6,000 వరకు డిమాండ్ చేస్తూ రూ. లక్షల్లో వ్యాపారం సాగిస్తున్నారు. ప్రభుత్వ సంపదను నిలువునా దోచేస్తూ సొంత ఖజానాలను నింపుకుంటున్నారు. మట్టి తరలింపు కార్యక్రమం అంతా అమాత్యులదేనని అధికారుల కు సైతం ఆ ప్రాంతానికి రాకుండా కట్టడి చేస్తున్నట్లు సమాచారం. గత మూడు రోజులుగా ఇంత భారీ ఎత్తున వాహనాలు తిరుగుతూ, చెరువు మట్టి తరలిపోతున్నా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం అమాత్యుల అనధికార ఆదేశాలు వల్లే అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గజ్జరం కృష్ణమ్మ చెరువులో సాగుతున్న అక్రమ మట్టి దందాను అరికట్టాలని, దోపిడీ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### జూన్ 8 మృగశిర కార్తె కు 3నియోజకవర్గాల పరిధిలో

## పేదలకు రొయ్యలు,చేపలుతో ఉచిత భోజనాలు

### ఆక్వా రైతు సంఘ రాష్ట్ర కన్వీనర్ గాంధీ భగవాన్ రాజు

**పాలకొల్లు, (వజ్ర భారతి) న్యూస్: మే 30:** ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్ పెంచి, ఆక్వా రైతులను ఆదుకునేందుకు వినూత్న పద్ధతులు అమలు చేయనున్నట్లు రాష్ట్ర జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు, పాలకొల్లులో జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం ప్రతినిధులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో ఆయన శనివారం మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి సాగు చేస్తున్న ఆక్వా ఉత్పత్తులకు ప్రోసెసింగ్ ప్లాంట్లు యజమానులు ధర తగ్గించి దెబ్బతీయడం, ఫీడ్ రేట్లు పెంచడం, నాణ్యమైన సీడ్ ఇవ్వకపోవడం వంటి సమస్యలను అధిగ నుంచేలా నూతన మార్గాలను ఎంచుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే మృగశిర కార్తె ప్రారంభం రోజున జూన్ 8వ తేదీ సోమవారం రోజున ప్రోటీన్లతో కూడిన ఆరోగ్యం కోసం ఆరోగ్యకరమైన రొయ్యలు ప్రతి కుటుంబం ఒక కిలో రొయ్యలు ఒక కిలో చేపలు కొనుగోలు చేసుకుని వినియోగించేలా ప్రజల్లో చైతన్యం కలిగేలా సంగం తరఫున , చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా అదే రోజున అనగా జూన్ 8వ తేదీన ఉదయం 10 గంటలకు పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు సారధ్యంలో గాంధీ బొమ్మ సెంటర్లో సంఘం తరఫున పేదలకు రొయ్యలు,గోంగూర కూర, చేపల పులుసుతో ఉచిత భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆచంట నియోజకవర్గంలో మార్టేరు సెంటర్లోఎమ్మెల్యే పితాని



సత్యనారాయణ సారధ్యంలో పేదలకు రొయ్యలు,గోంగూర , చేపల పులుసు తో భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నరసాపురం లో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సారధ్యంలో నర్సాపురం సెంటర్లో సంఘం తరఫున పేదలకు రొయ్యలు గోంగూర, చేపల పులుసు తో భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాల్లోని గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రయోగాత్మకంగా ఫ్రిడ్జు కలిగిన సోడా బడ్డీ దుకాణాలు, వారికి రూ. 10,000శ్రీ- విలువైన రొయ్యలను అరువుపై సంఘం తరఫున సర్ఫరా చేసి లాభాలకు అమ్ముకునేలా రొయ్యలు విక్రయాలు స్థానికంగానే డిమాండ్ పెంచుతాం అని తెలిపారు. పాలకొల్లు వై జంక్షన్ తదితర ప్రాంతాల్లో సంఘం తరఫున రొయ్యల విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటు ధరల ఉండేలా చూస్తామని తెలిపారు. రొయ్యల సాగు లాభదాయకంగా ఉండేలా ఎకరానికి 60, వేల రొయ్యలు మాత్రమే సాగు చేసుకోవాలని ఆయన కోరారు. రైతు సమస్యలపై మళ్ళీ రాష్ట్ర స్థాయి ఆక్వా రైతు కన్వీనర్ల సమావేశంలో త్వరలోనే కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు బోనం వెంకట నరసయ్య, మేడిది జాన్ డేవిడ్ రాజు, పి సత్యనారాయణ రాజు, పనమట మావుళ్ళు, అంగర వరప్రసాద్, మేక పనింద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**తాళ్లపూడి, వజ్ర భారతి మే 30:** ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారానే కాక పేద ప్రజల ఆరోగ్య వైద్య సేవలు కు భరోసాగా ఉంటూ నియోజకవర్గం లో ప్రతి వారం సి.ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. తాళ్లపూడి మండలం లోని పలు గ్రామాల్లో ప్రజలకు మంజూరైన చెక్ లను ఎమ్మెల్యే స్వయంగా ఆ కుటుంబాలను కలిసి అందచేశారు. తాళ్లపూడి మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గ ప్రసాద్ తో పాటు ఆయా గ్రామాల టీడీపీ, కూటమి నాయకులు చెక్ ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తాళ్లపూడి మండలం లో 11 మందికి మంజూరైన నాలుగు లక్షల మూడు వేల 445 రూపాయల విలువైన చెక్ లు ఎమ్మెల్యే కుటుంభం సభ్యులకు అందించి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు.

## సర్ పేరుతో వైకాపా ఓట్లు తొలగిస్తారు జాగ్రత్త..దాడిశెట్టి రాజా

### మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షుడు.





**కోటనందూరు,మే 30, వజ్రభారతి:** సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో వైఎస్ఆర్సిపి ఓట్లు తొలగించి 2029 ఎన్నికలలో గెలుపు కోసం కూటమి ప్రయత్నిస్తుందని బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా హెచ్చరించారు. కాకినాడ జిల్లా కోటనందూరు మండల పర్యటనకు వచ్చిన రాజా జగన్నాధపురం, భీమవరపుకోట, కోటనందూరు గ్రామాలలో పర్యటించి బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజా మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని ప్రజా సమస్యలపై స్పందించి ప్రజలకు చేరువగా ఉండాలని అన్నారు. ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ ఓటర్ లిస్టులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, అధికారులు ఓట్లు తొలగించడానికి ప్రయత్నిస్తే ప్రతిఘటించాలని తెలియజేశారు. జూన్ 12వ తేదీన జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తుని తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ నియామకాల్లో అవకతకులు జరిగాయని, కొన్ని ఉద్యోగాలు అమ్ముకున్నట్లు, కొంతమంది పరీక్షలు రాయకుండా ఇచ్చారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో 1లక్షా 34 వేల ఉద్యోగాలు పారదర్శకంగా ఇచ్చామని అన్నారు. వాలంటీర్లకు 10 వేలు జీతం ఇచ్చి వాడుకుంటామని తెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ విషయం ఎక్కడ ప్రస్తావించలేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ మహానాడు పేరుతో స్టంట్లు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని కావున వైసిపి కార్యకర్తలు నాయకులు అందరూ జగన్ ప్రభుత్వంలో చేసిన పనులు ప్రజలకు వివరించగలిగితే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించవచ్చని తద్వారా 2029 ఎన్నికల్లో గెలుపు సునాయాసం అవుతుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులను, కార్యకర్తలను, ఇబ్బందులకు గురిచేస్తుందని 20 29 మేము అధికారులకు వచ్చిన తర్వాత అంతకు పదింతలు ఇబ్బందులకు గురిచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాస్, చింతకాయల చినబాబు, గొర్లి రామచంద్రరావు, వెలగా వెంకటకృష్ణాజి, వేముల రాజబాబు, కొరుప్రోలు కృష్ణ, లంక ప్రసాద్, లంక కృపానందం, నల్లమిల్లి గోవిందు, వత్సవాయి నారాయణ మూర్తి రాజు, తోలెం విజయ్, ముక్కుడుపల్లి బాబురావు, ఉల్లూరి శ్రీను, ఏడిద రవికుమార్, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో ఉన్న మనసంతా పాలకొల్లు పైనే

పాలకొల్లు,( వజ్ర భారతి) న్యూస్: మే 30: జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు వంటి కార్యక్రమంలో బిజీగా ఉన్న మున్సిపల్ అధికారులతో ఎప్పటికప్పుడు మంచి నీటిపై ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో సంప్రదింపులు చేస్తారు, మంచినీటి చెరువు లెవెల్లో ఎప్పటికప్పుడు చరవాణి ద్వారా ఆరా తీసి అధికారులను అప్రమత్తం చేశారు,



# జూన్ 1న సీఎం చంద్రబాబు తుని పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

### చామవరంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎంపీ సానా సతీష్ బాబు, ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా..



**కోటనందూరు,మే 30, వజ్రభారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1వ తేదీన తుని మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం చామవరం గ్రామం వద్ద జరుగుతున్న భారీ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. ఉన్నతాధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ బాబు, ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌లతో కలిసి పర్యటన స్థలాన్ని సందర్శించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా ముఖ్యమంత్రి దిగే హెలిప్యాడ్ ప్రదేశం, పార్టీ క్యాడర్‌తో సమావేశమయ్యే వేదిక, ప్రజా వేదిక, భారీకేడింగ్, ప్రవేశ ద్వారాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు తరలివచ్చే ప్రజలకు, వీఐపిలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిట్టింగ్ అరేంజ్‌మెంట్లు, పార్కింగ్ వసతులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సౌకర్యం, అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు, తాత్కాలిక మరుగుదొడ్లు, స్టాల్స్ మరియు పబ్లిక్ అడ్రస్ సిస్టం, మీడియా సిట్టింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి:** ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో భద్రత, సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులకు కేటాయించిన ప్రదేశాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**లబ్ధిదారుని గృహ సందర్శన:** అనంతరం, చామవరం గ్రామంలో ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'పేదల సేవలో' కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్..అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పింఛను పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన లబ్ధిదారుని గృహాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ బృందం సందర్శించి, అక్కడ ఉన్న పరిస్థితులను, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

అనంతరం అతిథి పంక్షన్ హాలులో అధికారులతో జిల్లా కలెక్టర్..సీఎం భద్రత అధికారి కృష్ణారావు కలిసి వివిధ శాఖల అధికారులు చేపట్టవలసిన పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. సీఎం పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎక్కడా చిన్న లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఎంహెచ్ఓ డా జె.నరసింహ నాయక్, ఏఆర్.అదనపు ఎస్పీ సి.శ్రీనివాసరావు, సమాచారం పౌర సంబంధాల శాఖ డీడీ పి.తిమ్మప్ప, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.బాబురావు, డీఎఫ్వో సీహెచ్ కృపావరం, పెద్దాపురం ఆర్డీవో పి.కృష్ణ మూర్తి, తుని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎన్.శ్రీధర్, తుని తహసీల్దార్ జీవీఎస్ ప్రసాద్ ఇతర అధికారులు తదితరులువివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 15 ఏళ్ల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### వీరన్నపాలెంలో నూతన మంచినీటి ట్యాంకులను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

### నిరుపేదకు ఆర్థిక సాయం యువతకు క్రికెట్ కిట్ సహాయం



**బుట్టాయగూడెం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే 30:** బుట్టాయిగూడెం మండలం వీరన్నపాలెం గ్రామంలో 15 ఏళ్లుగా కొనసాగుతున్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం నూతన మంచినీటి ట్యాంకులను ప్రారంభించారు.గ్రామస్థుల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లోనే త్రాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.గ్రామస్థులతో సమావేశమైన ఎమ్మెల్యే వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న ఓ నిరుపేదకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామ యువత కోసం క్రికెట్ కిట్ కొనుగోలుకు నగదు సహాయం ప్రకటించారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శనివారం అభిషేక పూజా కార్యక్రమాలు





**కడప,వజ్రభారతి న్యూస్, మే 30:** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభంతో రెండవ శనివారం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం, రాహుకాల హోమం,పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు అరటి పండ్లు పలు రకాల పుష్పలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి వారిని దర్శించుకోవడం వలన మాకు ఉన్న దీర్ఘకాలిక చీడ,పీడ దోషాలు, నవగ్రహ దోషాలు ఏలినాటి శని దోషం, తొలగిపోతు ఉన్నాయి తెలిపారు. స్వామి దర్శించుటకు జబర్దస్త్ కమిడియన్స్ పృధ్వి రాజు, ఋషి కుమార్ లు కుటుంబం సభ్యులతో వచ్చారు,పృథ్వి రాజు మాట్లాడుతూ చాలా రోజుల నుంచి స్వామి వారిని దర్శించుకోవాలి అని అనుకుంటూ ఉన్న కుదరలేదు అని ఇపుడు మాకు ఆ స్వామి అవకాశం ఇచ్చారు అని,అందుకే మా కుటుంబం తో కలిసి స్వామి వారిని దర్శించుకునే భాగ్యం కలిగింది అని,అలాగే పెంచలయ్య స్వామి మాకు, మా జబర్దస్త్ లో ఉండే ఆర్టిస్టుల కు చాలా రోజుల నుంచి పరిచయం అని స్వామి మాకు ఉన్న సమస్యలను తెలుపుతూ మాకు అన్నిటిలో ఒక కుటుంబ సభ్యుల గా ఉంటూ ప్రతి పూజ లో కానీ ఎక్కడ కూడా కమెర్సియల్ లేకుండా మాకు అని విధాలుగా తోడు ఉంటారు అని తెలిపారు. తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వామివారి తాంబూలం అందించి అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించడం జరిగినది ప్రసాద కైంకర్యం నిర్వహించినారు. వల్లేరవారిపల్లె గ్రామానికి చెందిన గుర్రంపాటి. వెంకట్ రెడ్డి ధర్మపత్ని లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో బద్వేల్ మొదటి మాజీ మున్సిపల్ చైర్మన్ మున్నేయ్య కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## కే ఓ అగ్రహారంలో నాసా ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు

**కోటనందూరు, మే 30, వజ్రభారతి:** కాకినాడ జిల్లా,కోటనందూరు మండలం, కే ఓ అగ్రహారం గ్రామంలో నాసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులకు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ద్రవ జీవామృతం తయారీ విధానం మరియు ఘన జీవామృతం తయారీ విధానం ప్రత్యక్షంగా చేసి రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. ఫీల్డ్ కోఆర్డినేటర్ బి. స్వర్ణలత, న్యాచురల్ ఫార్మింగ్ లీడ్ ఫార్మర్స్ కాపారపు అప్పారావు, అల్లు నాగేశ్వరరావు మరియు మహాత్మ గాంధీ ఉపాధి హామీ సిబ్బంది శివకృష్ణ గ్రామ పెద్దలు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రవ జీవామృతం తయారు చేసే విధానము ఈ క్రింది విధంగా తెలియజేశారు.ద్రవ జీవామృతం తయారు చేడానికి కావలసినవి.

200 డ్రమ్ము -- 200 లీటర్లు

దేశీ ఆవు పేడ -- 3 కిలోలు

దేశీ ఆవు మూత్రం -- 3 లీటర్లు

బెల్లం -- 2 కిలోలు

శనగపిండి / ఏదైనా పప్పు పిండి -- 1 కిలో

పుట్టమన్ను -- 1 కిలో

**తయారుచేయు విధానము:**

200 లీటర్ల ప్లాస్టిక్ డ్రమ్‌లో నీరు పోయాలి.

ఆవు పేడను బాగా కలపాలి.

ఆవు మూత్రం కలపాలి.

బెల్లాన్ని నీటిలో కరిగించి పోయాలి.

శనగపిండి కలపాలి.

పుట్టమట్టిని ఆ నీటిలో కలపాలి

ఆ మిశ్రమ ద్రవాన్ని నీడలో ఉంచి ఉదయం సాయంత్రం కర్రతో కలపాలి. వారం 10 రోజుల్లో ద్రవజీవామృతం తయారవుతుందని తెలియజేశారు.ప్రయోజనాలు నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుంది, మొక్కల వేర్ల పెరుగుదల మెరుగుపడుతుంది. పోషకాల లభ్యత పెరుగుతుంది. రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది. దిగుబడి మరియు నాణ్యత మెరుగుపడతాయి.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### బీజేవైఎం జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఎర్రబాటి నాగరాజు



**తుగ్గలి మే 30 (వజ్ర భారతి న్యూస్):** కర్నూలు జిల్లా భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడుగా రాంపల్లి గ్రామానికి చెందిన ఎర్రబాటి నాగరాజు నియమితులయ్యారు. బిజెపి పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ ల ఆధ్వర్యంలో బాధ్యతలు అప్పగించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఎర్రబాటి నాగరాజు పేర్కొన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు టైలర్ లక్ష్మన్న, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మణ్ స్వామి ఎర్రబాటి నాగరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## రెండు పూటలా మంచినీటి సరఫరా....

**పాలకొల్లు, (వజ్రభారతి) న్యూస్: మే 30:** పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న ఒక పూట మంచినీటి సరఫరా మరో నాలుగు ఐదు రోజుల్లో రెండు పూటలా సరఫరా కానుంది. నరసాపురం కాలువకు నీటిని విడుదల చేయడంతో మంచినీటి చెరువులకు నీటిని మళ్లించుకునే అవకాశం కలగనుంది. కాలువలను 40 రోజుల కిందట కట్టి వేయడంతో చెరువుకు నీటిని మళ్లించే పరిస్థితి లేక ఉన్న నిలవలను సర్దుబాటు చేసేలా మున్సిపాలిటీ 20 రోజులుగా ఒక పూట మంచినీటి సరఫరా చేస్తుంది. పట్టణంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసేలా మంత్రి నిమ్మల రామానాయుడు చొరవ తీసుకున్నారు. వచ్చే జూన్ ఒకటో తేదీన కాలవలకు నీటిని విడుదల చేయాలని అనుకున్న తాగునీటి అవసరాల దృష్ట్యా రెండు రోజులు ముందుగానే నరసాపురం ప్రధాన కాలువకు నీటిని విడుదల చేస్తారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత

**ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపండి**

**ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు**




**పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)మే 30:-**ప్రజల సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యాత,వాటికి పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి అర్జీకి సత్వర పరిష్కారం చూపాలని,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులతో కలిసి ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, అధికారులు స్పందనతో పనిచేసి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ....ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని బాధ్యతగా తీసుకుని,నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ శ్రీరామ్ రెడ్డి,సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు,పిసి గంగన్న, సాలెక్కగారి శ్రీనివాసులు,కృష్ణ ప్రసాద్,నాగరాజు,అంబులెన్స్ రమేష్,చింతా దామోదర్,శుభ చంద్ర,అబ్బాస్ ఖాన్,కూటమి నాయకులు నాగరాజు ,టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను దోచుకుంటున్నాయి: అబ్బిరెడ్డి గంగాధర్

**కిర్లంపూడి,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మే, 30:-** కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల కుటుంబాలను ఆర్థికంగా దోపిడీ చేయడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నాయని ఇండియన్ నేషనల్ యువజన పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు, సీఎస్‌బీ--ఐఏఎస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న అబ్బిరెడ్డి గంగాధర్ విమర్శించారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ఆయన ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇండియన్ నేషనల్ యువజన పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు అండగా నిలిచి వారి విద్యాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రాథమిక స్థాయి నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి సహకరించాలని అబ్బిరెడ్డి గంగాధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చీకట్ల సుబ్బు, బల్లా రాము, దుడ్డు గణేష్, దాసరి ప్రవీణ్, తుమ్మలపల్లి విష్ణు, అనుకుల దుర్గాజీ, అనసూరి వంశీ, దుడ్డు గంగాధర్, బుగతా శివ, శ్రీపతి కాశీ, గుండుపల్లి కొండబాబు, పాలంశెట్టి రాజేష్, శ్రీపతి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



# దర్శకరత్న దాసరి కి ఘన నివాళులు

**పాలకొల్లు, (వజ్రభారతి) న్యూస్: మే 30:** బహు ముఖ ప్రజ్ఞాశాలి పాలకొల్లు కళామతల్లి ముద్దుబిడ్డ ,నటుడు,నాటక సినీ,పాటల, మాటల రచయిత,శతాధిక చిత్రాల దర్శకుడు,తన సినిమాలతో సమాజంలోని రుగ్మతలను ఎండగట్టి గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా పాలకొల్లు ఘన కీర్తిని విశ్వావ్యాప్తం చేసిన ఘనత దర్శకరత్న దాసరి నారాయణరావు ది అని నిర్వాహుకులు వంగా నరసింహారావు, యర్రంశెట్టి వెంకట రత్నం, మేడికొండ శ్రీనివాసరావు చౌదరి అన్నారు.కీ.శే.దాసరి నారాయణరావు గారి 9 వ వర్ధంతి సందర్భం గా శనివారం స్టానిక కెనాల్ రోడ్డులోని డాక్టర్ దాసరి కాంస్య విగ్రహానికి ఈ రోజు పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించారు. దాసరి కాంశ్య విగ్రహ పరిరక్షణ కమిటీ కన్వీనర్ యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ ఈ దాసరి కాంశ్య విగ్రహం ఆనాటి స్థానిక శాసన సభ్యులు , నేటి జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు గౌరవ అధ్యక్షులుగావిగ్రహ నిర్మాణ కమిటి గా ఏర్పడి 2019 జనవరి 26 లో ఏర్పాటు చేసుకొని 8 సంవత్సరాలు గా దాసరి జయంతి, వర్ధంతి వేడుకల జరుపుకుంటు దాసరి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ నివాళులర్పిస్తూ స్మరించు కుటున్నాము అని ఆయన తెలిపారు దాసరి నారాయణ రావు వివిధ రంగాలలో ఎంతో స్థిత ప్రజ్ఞ తో ఎవరికీ అందనంత కీర్తి ప్రతిష్టలు సొంతం చేసుకొన్న విశ్వ విజేత మన దాసరి . మన ఊరి



వాడిగా మనకు చెప్పలేనంత సంతోషాన్ని ఇచ్చి మార్గదర్శకులు గా నిలిచారు.అలాంటి అంతటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని కొందరు వారి ప్రచారం కొరకు నిలువెత్తు ప్లెక్సీలు వేయించి ప్రజలకు కనిపించ కుండా అడ్డుగా పెట్టి నెలల తరబడి అలాగే ఉంచడం, విగ్రహం వెనుక కొందరు అసాంఘీక కార్యక్రమాలు, మరుగుదొడ్లుగా నిరంతరం నిర్వహించడం జరుగుతుంది.అలాగే చెట్లు వేళ్ళు ద్వారా రక్షణ గా వున్న ప్రహరీ గోడలు కూలిపోవుటకు సిద్ధంగా వున్న గోడలు పరిరక్షించుకోనట ప్రధానం గా మన ముందున్న సమస్య అని గుర్తుచేయగా ....అందరూ...వెంటనే తిరిగి పునర్మించుకొనుట కు ఆమోదం తెలిపారు. డాక్టర్ దాసరి వర్ధంతి వేడుకలు విచ్చేసిన,ప్రజా ప్రతినిదులకు, పత్రికా ప్రతినిధులకు దాసరి అభిమానులకు,పురప్రముఖులకు ధన్యవాదమ్ము తెలియజశారు.ఈ వర్ధంతి నివాళులు కార్యక్రమంలో... సీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి ఎస్ ఎన్ మూర్తి దాసరి కుటుంబ సభ్యులు దాసరి మహేష్, దాసరి బాలాజీ,గంటా శ్రీనివాస్ చుండూరి రంగయ్యానాయుడు మండేల ఫణినాథ్,ఇనుకొండ శేషాద్రి, గుండుమోగుల వీరాస్వామి,జక్కంపూడి మదన్,కొమ్ముమురళి, ఎస్ వి రంగారావు,చవాకుల నరేష్ బాబు,పశ్యావుల రవికుమార్, గుడాల హరిబాబు, రాయి సూరిబాబు, చినిమిల్లిశ్రీనివాస్,వితాకులవెంకటరమణచిప్పాడ వామన మూర్తి

## తణుకులోని ప్రధాన డ్రైనేజీల ప్రక్షాళనకు చర్యలు

**ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా స్వచ్ఛ తణుకు దిశగా ప్రణాళికలు**

**తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**





**తణుకు, వజ్రభారతి, మే 30:** వచ్చే వర్షాకాలం నాటికి తణుకులోని ప్రధాన డ్రైనేజీలు ప్రక్షాళన చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా తణుకు పట్టణాన్ని స్వచ్ఛ తణుకుగా మార్చుడానికి ఈ విధానం దోహద పడుతుందన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటల విడుదల చేశారు. ప్రతి ఏటా వర్షాకాలంలో ప్రధాన డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వేసవిలో ప్రధాన డ్రైనేజీల్లో ఘన వ్యర్థాలను తొలగించడానికి ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అయిదేళ్లలో కనీసం డ్రైనేజీల్లో సిల్టు తొలగించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. తణుకు పురపాలక సంఘం పరిధిలో ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్ రోడ్డుతోపాటు సజ్జాపురం రైల్వే ట్రాక్ కల్వర్టులో ఘన వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ప్రణాళికా బద్ధంగా శాశ్వత చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే రాధాకృష్ణ పేర్కొన్నారు.

## గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో టిడిపి ముందు అడుగు

**జొన్నగిరి--మద్దికేర రహదారిపై రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ బ్రిడ్జి ప్రారంభం**

**ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**



**తుగ్గలి, మే 30 ( వజ్ర భారతి న్యూస్ ):** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జొన్నగిరి నుండి మద్దికేరకు వెళ్లే ప్రధాన రహదారిపై రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ బ్రిడ్జిని కేఈ శ్యాం కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జొన్నగిరి--మద్దికేర మార్గంలో గతంలో వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, కొత్తగా నిర్మించిన సీసీ రోడ్ బ్రిడ్జి వల్ల రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులువుగా తరలించగలరని తెలిపారు.రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ సీసీ రోడ్ బ్రిడ్జి స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఇది కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తై ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ రహదారి ద్వారా జొన్నగిరి, మద్దికేర ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయితీ సభ్యులు, అధికారులు, నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు. జొన్నగిరి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని వారు అభినందించారు.



## టెన్త్, ఇంటర్ ప్రతిభావంతులకు ఎస్పీ అభినందనలు

**కర్నూల్ మే 30, వజ్రభారతి ( జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన పోలీసు కుటుంబాల విద్యార్థులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టెన్త్ 14 మంది, ఇంటర్లో 20 మంది విద్యార్థులకు అభినందన పత్రాలు, ఫాస్ట్రక్ వాచ్లను అందజేశారు. టెన్త్, ఇంటర్ ఫలితాలే భవిష్యత్ కెరీర్కు పునాదిగా నిలుస్తాయని ఎస్పీ పేర్కొన్నారు.

## మెగా డీఎస్సీపై జగన్ ఆరోపణలు నిరాధారం.

**నిరుద్యోగులను మోసం చేసిన చరిత్ర జగన్‌దే.**

**టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు కొత్త రామాంజులు నాయుడు.**



**అమడగూరు,వజ్రభారతి,మే,30:-** మెగా డీఎస్సీ నియామకాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని,ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు కొత్త రామాంజులు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు.శనివారం రామాంజులు మీడియాతో మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పారదర్శకంగా నియామకాలు చేపడుతున్నారని తెలిపారు.జగన్ తన పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా లక్షలాది మంది నిరుద్యోగులను నిరాశకు గురి చేశారని అన్నారు.ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి,ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.ఐదేళ్ల పాలనలో ఉద్యోగాల భర్తీ విషయంలో నిర్లక్ష్యం వహించిన జగన్,ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చూసి జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలకు దిగుతున్నారని ఆరోపించారు.రాత్రింబవళ్లు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల ప్రతిభను,కష్టాన్ని అవమానించేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రామాంజులు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.తన హయాంలో ఉద్యోగాల కల్పనలో విఫలమైన వ్యక్తి ఇప్పుడు నిరుద్యోగుల్లో అపోహలు సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రయత్నించడం విచారకరమన్నారు.కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యత ఇస్తోందని,భవిష్యత్తులో కూడా డీఎస్సీల నిర్వహణ,జాబ్ క్యాలెండర్ అమలు ద్వారా నిరుద్యోగులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు.జగన్ ఎంత విమర్శించినా,ఎంత అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మెగా డీఎస్సీ నియామకాలపై తప్పుడు ప్రచారం మానుకుని,ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల విజయాన్ని గౌరవించాలని రామాంజులు నాయుడు సూచించారు.



## నిత్యం ఇండియన్ పెట్రోల్ బంకులో పనిచేయని గాలి పంపు దర్శనం

ప్రయాణికులకు గాలి పంపు లేక తిప్పలు

నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యం

పట్టించుకోని అధికారులు

**నల్గొండ జిల్లా. వజ్ర భారతి న్యూస్. మే 30 జిల్లా స్టాఫ్ రిపోర్టర్):** నల్గొండ జిల్లా పీఏ పల్లి మండలం, కొన మేకల వారి గూడెం గ్రామ స్టేజి పరిధిలోని ఓ ఇండియన్ పెట్రోల్ బంకులో వాహనదారులకు ఉచితంగా అందించాల్సిన గాలి పంపు (ఎయిర్ ఫిల్లింగ్ మెషీన్) నిత్యం పనిచేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారులు గాలి నింపించుకోవడానికి పెట్రోల్ బంకుకు వచ్చినప్పటికీ, గాలి పంపు పనిచేయడం లేదని సిబ్బంది చెప్పడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. పెట్రోల్ బంకుల్లో గాలి సదుపాయం తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, తాగడానికి మంచినీళ్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మరుగుదొడ్ల సదుపాయం, లాంటి పలు నిబంధనలు ఉన్నప్పటికీ, సంబంధిత యాజమాన్యం వాటిని పట్టించుకోవడం లేదనే పలువురు వాహనదారుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. గాలి కోసం వాహనదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో సమయం, డబ్బు వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మంచినీళ్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ప్రమాదం జరిగినచో మంటలు ఆర్పడానికి సంబంధించిన సిలిండర్స్, గాలి పంపు సదుపాయాన్ని, మరుగుదొడ్ల సదుపాయాన్ని నిరంతరం అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పెట్రోల్ బంకులపై తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## వి ఓ ఏ సమస్యల పరిష్కారానికై నిరవధిక సమ్మె

13 రోజులు గా సమ్మె కొనసాగుతున్న పట్టించుకోని ప్రభుత్వం

ప్రభుత్వం తక్షణమే స్పందించి మా డిమాండ్లను నెరవేర్చాలి

వి ఓఏ అధ్యక్షులు కల్పన



**భైంసా, మే30 వజ్ర భారతి న్యూస్,(జిల్లా స్టాఫ్ రిపోర్టర్):** నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలో ఐకెపి (ఇందిరా క్రాంతిపథం), సెర్ప్ పరిధిలో పని చేస్తున్న వీఓఏలు తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ వీఓఏ కె.కల్పన ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో పాల్గొని భైంసా మండల కేంద్రంలోని చైతన్య మండల సమైక్య (ఐకేపీ) కార్యాలయం సమీప వద్ద 13 రోజుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 302/2022, జీఓ 363/2025 ప్రకారం అమలు చేయాల్సిన పలు అంశాలు ఇంకా అమలు చేయలేదని,ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ముఖ్యంగా వీఓఏ లకు తగిన వేతనాలు,పదోన్నతులు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.నెలకు రూ.26 వేల వేతనం అమలు చేయాలని,తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేసి,అర్హులైన వీఓఏలను సీసీ లుగా పదోన్నతి కల్పించాలని,రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని,వీఓఏ లకు ట్యాబ్ సౌకర్యం కల్పించాలని,జీఓ 58ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు,ధర్నాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విఓఏలు ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి పొచిరాం,కే.లక్ష్మీ,విఓఏ ల సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా డాక్టర్ కే.లలితా దేవి

**సంగారెడ్డి జిల్లా,మే 30 వజ్ర భారతి న్యూస్, రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా కే.లలితా దేవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ని కలిశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ తో జిల్లా అభివృద్ధిపై సమీక్ష చేశారు.అందరూ కష్టపడి పనిచేయాలని, సమయపాలన పాటించి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు మంచి తేవాలని సూచించారు. గతంలో డాక్టర్ లలితా దేవి చార్మినార్ జోన్ డిహెచ్ఎంవో గా పనిచేసి సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చి బాధ్యత స్వీకరించడం జరిగింది.



# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు

సిఎస్ఆర్ నిధులను ప్రజా సంక్షేమానికి సమర్థవంతంగా వినియోగించాలి

సిఎస్ఆర్ నిధుల కేటాయింపు పై సంగారెడ్డి జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష

సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి దామోదర రాజనర్సింహ






**సంగారెడ్డి జిల్లా,మే 30, వజ్రభారతి న్యూస్,(డా.ఏర్పుల శ్రీనివాస్):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా, పారదర్శకంగా వినియోగించి సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సీఎస్ఆర్ సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లాకు ఆయా పరిశ్రమల నుండి సి ఎస్ ఆర్ కింద ఎన్ని నిధులు వచ్చాయి,ఎంత ఖర్చు చేశాం,ఈ సంవత్సరం ప్రతిపాదనలు గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్యం,తాగునీరు,పారిశుధ్యం, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, వైద్య సంస్థల మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యతతో కేటాయించాలని సూచించారు.జిల్లాలోని పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. జిల్లాలోని ఆయా అవసరాలను గుర్తించి, కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో వాష్ రూమ్స్ , కాంపౌండ్ వాల్స్ , కిచెన్ షేడ్స్, డైనింగ్ హాల్,డార్మెంటరీ , బెడ్స్, అదనపు క్లాస్‌రూమ్‌ల నిర్మాణం, ఫర్నిచర్, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్య వసతుల కల్పనకు సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యతగా వినియోగించాలని మంత్రి తెలిపారు. సీఎస్ఆర్ ప్రతిపాదనల అమలు, పురోగతిపై సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ప్రతిపాదిత పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలోని పరిశ్రమలు సామాజిక అభివృద్ధిలో భాగస్వాములై ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.సీఎస్ఆర్ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి వారికి పలు సూచనలు చేసారు. ప్రజా ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు,ఆర్డీవోలు, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు

### లోకేశ్వరం మండల అధ్యక్షుడిగా కొండేటి రవి నియామకం



**నిర్మల్, వజ్రభారతి న్యూస్,మే 30 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లాలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతం దిశగా కీలక అడుగులు వేస్తోంది. లోకేశ్వరం మండలం కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు,మాజీ సర్పంచులు,ప్రజాప్రతినిధులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ విస్తరణలో భాగంగా కొండేటి రవిని లోకేశ్వరం మండల అధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా కమిటీ అధికారికంగా ప్రకటించింది. ఆయనకు పార్టీ బాధ్యతలను అప్పగించి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ మాట్లాడుతూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆశయాలు, ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై జిల్లాలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీని గ్రామ గ్రామాన విస్తరించి మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జెడ్లోడ్ శంకర్ తో పాటు ఉప సర్పంచ్ దేవేందర్,వార్డు సభ్యుడు సతీష్ రెడ్డి, రాజు, చిన్నయ్య, నర్సారెడ్డి, శ్రీనివాస్, దేవన్న, సాయన్న, రత్నయ్య, గంగా రెడ్డి, చరణ్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.ఈ భారీ చేరికలు నూతన నియామకాలతో నిర్మల్ జిల్లా, ముఖ్యంగా లోకేశ్వరం మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## సంగారెడ్డి కంది సెంట్రల్ జైలులో ఏర్పాటుచేసిన ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవ కార్యక్రమం

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రతి ఒక్కరూ పొగాకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

న్యాయమూర్తి బి.దీప్తి, జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, సంగారెడ్డి






**సంగారెడ్డి జిల్లా, మే30 వజ్ర భారతి న్యూస్, రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ సూచనలతో సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలులో ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తి బి.దీప్తి, జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సంగారెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ పొగాకు, మాదకద్రవ్యాలు మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలంటే ఆరోగ్య పరిరక్షణతో పాటు చట్టాలపై అవగాహన కూడా అవసరమని తెలిపారు. చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని ఆమె వివరించారు. అనంతరం కంది సెంట్రల్ జైలులోని వివిధ గదులను పరిశీలించి ఖైదీల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బెయిల్‌కు సంబంధించిన అంశాలపై విచారణ చేసి, ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, ఆహార నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది, లీగల్ సర్వీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో పాల్గొన్న నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి





**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,30:-** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై కీలక సూచనలు చేశారు. బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని,ప్రతి బిఎల్ఏ సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి ఓటరు వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు,నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరు ఉమా బాల,జిల్లా టాస్క్ ఫోర్స్ హెడ్ యనమల నాగార్జున యాదవ్,మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు తదితర నాయకులు,ప్రజాప్రతినిధులు,బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.



## గుండి మేఘన హిమ వర్షిని ఓనిల వేడుక

### హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జంగారెడ్డి గూడెం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే 30:** జంగారెడ్డిగూడెంలోని రాజా రాణి కళ్యాణ మండపంలో గుండి ముత్యాలరావు, మంగతాయారు దంపతుల కుమార్తె గుండి మేఘన హిమ వర్షిని ఓనిల వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిర్రి కృష్ణయ్య, మునీశ్వరరావు, నాలి శ్రీనివాస్, తమ్మన సాంబశివరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆక్రమణలకు గురైన చెరువులపై అధికారుల దృష్టి

### ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో పరిశీలన



**కడప జిల్లా, వజ్రభారతి ఇంచార్జ్, మే 30 :-** జలాధార కార్యక్రమం లో బాగంగా చెరువులను పరిరక్షించే క్రమంలో ఆక్రమణలకు గురైన చెరువులను గుర్తించి వాటిని పరిరక్షించే దిశగా ఇరిగేషన్ మరియు బ్రహ్మంగారిమఠం రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టారు. బ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట పంచాయతీ లోని వాంపల్లెచెరువు ఆక్రమణకు గురైందని ఇటీవల పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఇరిగేషన్ బద్వేల్ అడిషనల్ ఇంచార్జ్ డీఈ సి. రమణయ్య, రెవిన్యూ శాఖల అధికారులతో కలిసి శనివారం వాంపల్లెచెరువును పరిశీలించి చెరువుల పరిధి, ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్టీఎల్) ప్రాంతాలు, నీటి నిల్వ సామర్థ్యంపై అధికారులు సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా చెరువుల భూములను అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి, సంబంధిత వివరాలను నమోదు చేశారు. ప్రభుత్వ రికార్డులు, భూ సర్వే మ్యాపులను పరిశీలిస్తూ చెరువుల అసలు సరిహద్దులను నిర్ధారించే ప్రక్రియను చేపట్టారు. అధికారులు మాట్లాడుతూ, చెరువులు గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపు, వ్యవసాయానికి నీటి అందుబాటు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. చెరువులపై ఎలాంటి ఆక్రమణలు జరిగినా వాటిని సహించబోమని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా చెరువుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ఆక్రమణలు లేదా అక్రమ నిర్మాణాలపై సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని కోరారు. చెరువుల సంరక్షణ ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడగలమని అధికారులు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు బద్వేల్ అడిషనల్ ఇంచార్జ్ డిఈ సి. రమణయ్య ,ఏఈ నవీన్,రెవెన్యూ అధికారులు,రేకలకుంట పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులరెడ్డి, ఏఈ నాగార్జున సర్వేయర్ ప్రసాద్ మరియు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. చెరువుల పరిరక్షణ కోసం అవసరమైన చర్యలను వేగవంతం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## కొయ్యలగూడెంలో ఘనంగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### 12 మంది లబ్ధిదారులకు రూ.8.38 లక్షల ఆర్థిక సాయం

### ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**కొయ్యలగూడెం (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే 30:** పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు చేతుల మీదుగా 12 మంది నిరుపేద లబ్ధిదారులకు మొత్తం రూ. 8,38,246 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో భరోసాను కల్పిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పారెపల్లి రామారావు, పట్టణ అధ్యక్షులు ఆరేటి వీరపండు, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల అరుణ, పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## ఘనంగా సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### కార్మిక హక్కుల సాధనలో సిఐటియు చారిత్రక పాత్ర

### కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్



**వజ్ర భారతి కుక్కునూరు మే 30:** కార్మికులకు అండ సిఐటియు జెండా అని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిసిసి కార్యాలయం ఎదుట, సుందరయ్య భవనం ప్రజా సంఘాల కార్యాలయం వద్ద, సంజయ్‌నగర్ కాలనీలోని సిఐటియు దిమ్మల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ 1970 మే 30న ఆవిర్భవించిన సిఐటియు గత 56 సంవత్సరాలుగా దేశ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటాలు సాగిస్తోందని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనాలు, బోనస్, ఈపీఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత వంటి హక్కుల సాధనలో సిఐటియు దేశవ్యాప్తంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించిందన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికులకు జీవన వ్యయానికి అనుగుణంగా కనీస వేతనాలు కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కోరారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించి ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల ద్వారా జరుగుతున్న కార్మిక దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోగలదని, సిఐటియు జెండా కార్మికుల పోరాటాలకు, త్యాగాలకు ప్రతీక అని పేర్కొన్నారు. సిఐటియు మరింత బలోపేతం కావాలని, కార్మికులు పెద్ద సంఖ్యలో సంఘంలో చేరి పోరాటాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, షేక్ సలీం పాషా, కారం రమేష్,తిరోజుల సురేష్,నెర్రబోయిన సాయిరాం,కారం వెంకట్రావు,కాక కిషోర్,విక్రమ్,వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.

## పాపం ఆవు



**తాళ్లపూడి, వజ్ర భారతి మే 30:** తాళ్లపూడి గ్రామానికి చెందిన ఓ సన్న కారు రైతు సంకాబత్తుల సత్యనారాయణ కు చెందిన ఆవు ఊహించని రీతి లో చనిపోయింది. ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన ఘటన. వివరాల్లోకి వెళితే ఇటీవల విపరీతంగా వీచిన ఈదురు గాలులకు పశువుల పాకపై సమీపం లోనే గల పెద్ద చెట్టు పడి, అందులో ఉన్న ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. పాక పై కప్పు పై పడ్డ చెట్టు నడుం పై పడటం తో అక్కడి నుంచి తప్పించు కోలేక, నడుం దెబ్బతినడం తో కదల లేని స్థితి లో ప్రాణాలు కోల్పోయింది. తమ జీవనాధారం గా వుండే ఆవు మృతి చెందిన తీరు తీవ్ర ఆవేదన మిగిల్చిందన్నారు రైతు.



## రత్నగిరిపై వైభవంగా సత్య దేవుని ఉత్సవం

### మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రాకార సేవ

### కన్నులపండువగా సాగిన స్వామి, అమ్మవార్ల తిరుచి ఊరేగింపు

### గోవింద నామస్మరణ తో మారుమోగిన అన్నవరం పుణ్యక్షేత్రం

**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి. వీరబాబు మే :-30** కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరిపై శనివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది క్షేత్ర పరిధిలో వెలసిన వీర వెంకట సత్యనారాయణ స్వామి సన్నిధిలో తిరుచి సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా సిద్ధం చేసిన తిరుచి వాహనంపై కొలువు దీర్చారు వేద పండితుల మంత్రోచ్చారణలు సంప్రదాయ మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవ మూర్తులను తూర్పు రాజగోపురం చుట్టూ ప్రదక్షిణగా ఊరేగించారు ఈ విశేష ఆధ్యాత్మిక ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ దామెర కృష్ణారావు తో పాటు వేద పండితులు అర్చకులు దేవస్థానం సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తుల జయ జయధ్వానాలు గోవింద నామస్మరణలతో రత్నగిరి ప్రాంగణమంతా భక్తి భావంతో-మారుమోగింది

## జస్వంత్ జ్ఞాపకార్థం నిర్వహించిన జైశ్రీరామ్ క్రికెట్ టోర్నమెంట్

### గూటాలలో జైశ్రీరామ్ క్రికెట్ టోర్నమెంట్ ఘన విజయం

### విజేతలకు బహుమతులు అందజేసిన కొవ్వాసు జగదీశ్వరి

### తన సొంత నిధుల నుంచి రూ.23,000 విరాళం



**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే 30 :** గూటాల గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఎస్. జస్వంత్ జ్ఞాపకార్థం నిర్వహించిన జైశ్రీరామ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. టోర్నమెంట్‌లో గూటాల జట్టు విజేతగా, తాళ్లపూడి జట్టు రన్నరప్‌గా నిలిచాయి. విజేతలకు బహుమతులు అందజేయడానికి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ఆమె తన సొంత నిధుల నుంచి రూ. 23,000 విరాళం ప్రకటించి అందజేశారు. మొదటి బహుమతిగా సుల సత్యనారాయణ రూ. 22,222 నగదు బహుమతి అందించగా, రెండో బహుమతిగా గోబీర్ రాగురావు రూ. 12,222 అందించారు. ఈ కార్యక్రమానికి పి. రాంబాబు, కే. ఆంజనేయులు, పి. రామాంజి, టీ. వీరబాబు, ఎస్. జస్వంత్ (బాబీ) సహకారం అందించారు. గూటాల టీడీపీ, జనసేన గ్రామ అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల బృందం, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.



# గురవాయిగూడెంలో ఆంజనేయస్వామి ఆలయ ప్రమాణ స్వీకార మహోత్సవం

**కార్యక్రమానికి బయలుదేరిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**

**జంగారెడ్డి గూడెం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే 30 :** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో జరగనున్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయ చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఆర్యవైశ్య సోదర సోదరీమణులు కూడా ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ మహోత్సవానికి హాజరవుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి, ధార్మిక సేవలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికతకు వేదికగా మహోత్సవంగురవాయిగూడెం గ్రామంలో జరగనున్న ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, భక్తులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే విశిష్ట కార్యక్రమంగా ఇది నిలవనుంది. ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంతో ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించనుంది.

# తుంగభద్ర నదిలో ఐదుగురు గల్లంతు...

**ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.**



**మంత్రాలయం మే 30,వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ):** మంత్రాలయం వద్ద తుంగభద్ర నదిలో శనివారం ఈతకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారు. సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు పూజ అనంతరం నదికి వెళ్లారు. నీటి లోతు అంచనా వేయలేక ప్రమాదానికి గురయ్యారు. గల్లంతైన వారిలో హైదరాబాద్ కి చెందిన యువన్ చంద్ర(5), సతీశ్ (35), మంత్రాలయానికి చెందిన రాఘవేంద్ర(25), ధను(23), ఉరవకొండకు చెందిన సంధ్య(22) ఉన్నారు. ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడ్డారు. పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకొని గల్లంతయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# సమాజ సేవ చేయడం మనందరి నైతిక బాధ్యత.

**రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు వేడుకలు**

**50 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 500 మంది వృద్ధులకు పెన్షన్లు, 300 మంది లేప్రసి పెన్షన్లు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు.**





**భీమవరం, వజ్రభారతి, మే 30:** సమాజ సేవ చేయడం మనందరి నైతిక బాధ్యత అని, మహిళలు ఆర్థికంగా ఆదుకోవాలనే సంకల్పంతో కుట్టు మిషన్లు అందించడం గొప్ప విశేషమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం గునుపూడిలోని రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించి 50 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 500 మంది వృద్ధులకు పెన్షన్లు, 300 మంది లేప్రసి పెన్షన్లు అందించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు కేక్ కట్ చేసి మాట్లాడారు. ప్రతినెల క్రమం తప్పకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజ్ ట్రస్ట్ గంటా రాజ్ కుమార్ అందిస్తున్న సేవలను కొనియాడారు. రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్ మాట్లాడుతూ అందరూ అభిమానించే నాయకుడు ఎమ్మెల్యే అంజిబాబు అని, ఆయన పుట్టినరోజు వేడుకలను మా ట్రస్ట్ అధ్వర్యంలో చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం 50 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 500 మంది వృద్ధులకు పెన్షన్లు, 300 మంది లేప్రసి పెన్షన్లు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో గంటా ఆనంద్ కుమార్, ఇంద్రాణి, కిరణ్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి డైరెక్టర్ సుంకర దాసు, కొప్పినిడి శ్రీనివాస్, నల్లం చిట్టిబాబు, రెడ్డి సత్తిబాబు, బ్యాంక్ బాబీ మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి చట్టసభలపై అవగాహన కలిగి ఉండాలి

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల జిల్లా, మే 30 వజ్ర భారతి న్యూస్,(జిల్లా స్టాఫ్ రిపోర్టర్):** ప్రజల కొరకు - ప్రజల చేత - ప్రజా పరిపాలన కోసం ఏర్పడిన ప్రజాస్వామ్యం మన దేశంలో భారత రాజ్యాంగం ద్వారా పరిపాలన కొనసాగుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాధికారాన్ని చేపట్టే వారిని ఎన్నుకునే శక్తివంతమైన ఓటు హక్కు ప్రజలకు కల్పించబడిందని తెలిపారు. రాజ్యాంగం దేశాల వారీగా వివిధ రకాలుగా ఉంటుందని, మన దేశంలో అమలులో ఉన్న రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉన్నామని తెలిపారు. శాసన సభ, పార్లమెంట్, సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్, స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకునే స్వేచ్ఛ కలిగి ఉన్నామని, రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, సరైన నాయకులను ఎన్నుకునే స్వేచ్ఛ, హక్కు ప్రతి ఓటరుకు ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో ప్రజలకు కల్పించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ప్ర జ ల కు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలకు కల్పించిన హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

"మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర రావు"... మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలని తెలిపారు. విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, జ్ఞానం సంపాదించుకోవాలని, హక్కులు, చట్టాలు తెలుసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులు ఆత్మ రక్షణ విద్య నేర్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల కోసం పడుతున్న కష్టాలు తెలుసుకోవాలని, ఏకాగ్రత, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మహిళల రక్షణ, పోషణ, స్వావలంబన, సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో అనేక రకాల మతాలు, కులాలు, విభిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ అందరం కలిసి జీవిస్తున్నామని, మనది యువ భారత దేశమని, దేశ భవిష్యత్తు యువతదేనని అన్నారు. భౌగోళికంగా, ఆర్థికంగా మన దేశం పటిష్టంగా ఉందని, దేశ భవిష్యత్తులో విద్య అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. అక్షరాస్యతలో మంచిర్యాల జిల్లాలో ముందంజలో ఉంచాలని, జిల్లా ప్రజల సంక్షేమం కోసం అధికార యంత్రం సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు.

# మహిళలకు రిజర్వేషన్‌కు మద్దతుగా పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో భారీ మహిళా ర్యాలీ

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**






పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)మే 30:- తెలుగుదేశం పార్టీ మహానాడులో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తూ... శనివారం పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో భారీ మహిళా ర్యాలీ నిర్వహించారు. పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు వందలాది మంది మహిళలతో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను తో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని నినాదాలు చేస్తూ మహిళలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. థాంక్యూ చంద్రబాబు, థాంక్యూ లోకేష్ అంటూ మహిళలు నినాదాలు చేపట్టారు. అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ వద్ద మహిళలు "థాంక్యూ సీఎం చంద్రబాబు, థాంక్యూ లోకేష్ " అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి,తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,మహిళలకు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా మరింత సాధికారత కల్పించాలనే లక్ష్యంతో టీడీపీ మహానాడులో 33 శాతం రిజర్వేషన్ తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల అభివృద్ధి,భద్రత, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ ,తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు ఏడాదికి 15000 తల్లి ఖాతాలో డబ్బులు జమ,ప్రతి సంక్షేమ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక లబ్ధి,ఆర్థిక సాధికారత కార్యక్రమాలు,స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి చర్యలు మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను,మహిళా సంఘాల నాయకులు రామసుబ్బమ్మ, పద్మావతి,తులసమ్మ,లావణ్య, సుభాషిని, మాధవి,రాధ,శ్రీదేవి, జ్ఞాన దీపిక,షమీం,రంగమ్మ, స్నేహలత,ఉమామహేశ్వరి భారీ సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంచితనం .. మానవత్వం అంజిబాబు సొంతం

**భీమవరంలో ఘనంగా ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు వేడుకలు**

**మీ ఆదరణ అభిమానం మరువలేను .. ఎమ్మెల్యే అంజిబాబు**











**భీమవరం, వజ్రభారతి, మే 30:** మంచితనం .. నిండైన మానవత్వం .. ఎమ్మెల్యే అంజిబాబు సొంతమని, ఆప్యాయంగా పలరించడం అయన నైజమని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పుట్టినరోజు వేడుకలను భీమవరం శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణ మండలంలో శనివారం నిర్వహించారు. జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, వీర మహిళలు, తెలుగు మహిళలు తరలివచ్చి ఎమ్మెల్యే అంజిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో ఎమ్మెల్యే అంజిబాబు ను సత్కరించారు. కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ప్రజలతో కలిసి నడిచే వ్యక్తి, పేద ప్రజల అభ్యున్నతే ఎమ్మెల్యే అంజిబాబు ధ్యేయమని అన్నారు. రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరరావు మాట్లాడుతూ ప్రజలకోసం ఆలోచిస్తూ ప్రజలమెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే అంజిబాబు అని అన్నారు. ప్రతిఒక్కరిని ప్రేమతో పలకరిస్తూ ఆప్యాయంగా దగ్గరకు చేర్చుకుని వారి అవసరాలు తీర్చే విధంగా కృషి చేయడంలో ఆయన మించిన నాయకుడు లేరని అన్నారు.

**మీ ఆదరణ అభిమానం మరువలేను .. ఎమ్మెల్యే అంజిబాబు**

మీరు నాపై చూపించిన ఆదరణ అభిమానం ఎప్పటికి మరువలేనని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. భీమవరం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ఎన్ డీఏ కూటమి ప్రభుత్వం నియోజక వర్గానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అదే విధంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలను కూడా అందిస్తామన్నారు. పేదరికంతో ఏ విద్యార్థి కూడా విద్యకు దూరంగా ఉండకూడదన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ దేవాలయాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, కూటమి రాష్ట్ర, జిల్లా నాయకులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P., Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU